నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
హైదరాబాద్
బుధవారం 3 జనవరి 2024
WEDNESDAY, JANUARY 3, 2024
HYDERABAD
పేజీలు : 8
PAGES



బంజారాహిల్స్‌లోని ఓ పెట్రోల్ బంక్ వద్ద కిక్కిరిసిపోయిన వాహనదారులు

**నగరంలో ప్రయాణం** నరకాన్ని తలపించింది. కొన్ని గంటల వ్యవధిలోనే నగర రహదారులన్నీ ట్రాఫిక్ జామ్‌లతో అట్టుడికిపోయాయి. నిమిషాల వ్యవధిలో చేరాల్సిన గమ్యానికి వాహనదారులు గంటల తరబడి రోడ్లపై పడిగాపులు కాశారు. ఇంధన ట్యాంకర్ డ్రైవర్ల సమ్మె నేపథ్యంలో పెట్రోల్ బంక్‌లు బుధవారం నుంచి బంద్ కానున్నాయనే సమాచారం ఒక్కసారిగా వ్యాప్తి చెందడంతో వాహనదారులు పెద్ద ఎత్తున బంక్‌ల వైపు పోటెత్తారు. వాహనాల క్యూలైన్లు రహదారుల మీదకు సాగిపోవడంతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. చర్లపల్లిలోని ఆయిల్ డిపోల నుంచి మంగళవారం ఉదయం నిలిచిపోయిన ట్యాంకర్ల సరఫరా మధ్యాహ్నం 3 తర్వాత పునరుద్ధరణ అయినప్పటికీ నిర్ణీత కాలంలో చమురు బంకులకు చేరలేదు. మంగళవారం రాత్రి వరకు గ్రేటర్‌వ్యాప్తంగా ట్రాఫిక్ సమస్యతో జనం అల్లాడిపోయారు. ముఖ్యంగా ట్రాఫిక్ పోలీసులు ఆలస్యంగా రంగంలోకి దిగడంతో పరిస్థితి చేజారిపోయింది. రాత్రి వరకు అన్ని బంకులు మూసివేసి ఉన్నాయి.

*- సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, జనవరి 2 (నమస్తే తెలంగాణ)*



మంగళవారం రాత్రి వరకు ట్రాఫిక్‌జామ్‌తో ఇబ్బందిపడుతున్న వాహనదారులు

# ఇంధన కష్టాలు.. ట్రాఫిక్ చిక్కులు

## ప్రత్యక్ష నరకం చూపిన నగర ప్రయాణం

- ఇంధన పరిణామాలతో వాహనదారులకు చుక్కలు
- చర్లపల్లిలో ఉదయం నిలిచిపోయిన ఆయిల్ ట్యాంకర్లు
- బంద్ సమాచారంతో పెట్రోల్ బంకులకు పోటెత్తిన వాహనదారులు
- రోడ్లపై నిలిచిన వాహనాలతో నగరవ్యాప్తంగా ట్రాఫిక్ జామ్‌లు
- ఇంధన కంపెనీల ప్రతినిధులు రంగంలోకి దిగడంతో డ్రైవర్ల ఆందోళన విరమణ

4

## దూ్యయల్ డిగ్రీతో ఉజ్వల భవిష్యత్

కేఎల్ యూనివర్సిటీ డైరెక్టర్ జే.శ్రీనివాస రావు

నమస్తే తెలంగాణ - తెలంగాణ టుడే, కేఎల్‌హెచ్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో సెమినార్

శ్రీచైతన్య కళాశాల విద్యార్థులకు అవగాహన

8



కేఎల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన సెమినార్‌లో లక్కీడ్రా విజేతలతో యూనివర్సిటీ అడ్మిషన్ డైరెక్టర్ జే.శ్రీనివాస రావు, నమస్తే తెలంగాణ అడ్వర్టయిజ్‌మెంట్ జీఎం సురేందర్‌రావు తదితరులు

నేడు రేపు నీటి సరఫరా బంద్ 2

## అనధికారిక ప్రచారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్!

### ఏరివేతకు ప్రత్యేక ఏజెన్సీ.. ఎంపికకు టెండర్లు

సిటీబ్యూరో, జనవరి 2 (నమస్తే తెలంగాణ): భాగ్యనగర అందాలకు విఘాతం కలిగించే హోర్డింగ్‌లను నియంత్రించడం, నిబంధనలు ఉల్లంఘిస్తున్న యాడ్ ఏజెన్సీలు, రాజకీయ నాయకులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉక్కుపాదం మోపుతున్నది. అనధికార హోర్డింగ్‌లను తొలగించేందుకు ఏజెన్సీ ఎంపికకు ఈవీడీఎం టెండర్లను ఆహ్వానించింది. అర్హత గల ఏజెన్సీని ఎంపిక చేసి తొలగింపు బాధ్యతలు అప్పగించనున్నది. అందమైన నగరానికి జీహెచ్‌ఎంసీ సరళీకృతమైన అడ్వర్టైజ్‌మెంట్ పాలసీ తీసుకువచ్చి పకడ్బందీగా అమలు చేస్తున్నది. జీవో 68 ప్రకారం 15 మీటర్ల కంటే ఎత్తు ఉన్న హోర్డింగ్‌లను అనుమతించడం లేదు. ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లో నిబంధనలను ఉల్లంఘిస్తున్న యాడ్ ఏజెన్సీలకు భారీ జరిమానా, క్రిమినల్ చర్యలతో ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ భరతం పడుతున్నది. హోర్డింగ్ సామర్థ్యం పరీక్షించి సర్టిఫికెట్‌ను జారీ చేస్తున్నారు.




## కాలుష్యమా...? ఫిర్యాదు చేయండి

### పొల్యుష్యన్ ఫిర్యాదులకు స్పెషల్ యాప్

కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు

సిటీబ్యూరో, జనవరి 2 (నమస్తే తెలంగాణ): కాలుష్యంతో సతమతం అవుతున్నారా? అయితే సులభంగా ఫిర్యాదు చేసేందుకు కాలుష్య నియంత్రణ మండలి జనవాణి – కాలుష్య నివారిణి పేరిట ప్రత్యేక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులోకి తీసుకువచ్చిన ఈ యాప్ ద్వారా దాదాపు 18 రకాల ఫిర్యాదులను చేయవచ్చు. ఈ యాప్ డౌన్ లోడ్ చేసుకుని మొబైల్, ఈ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయడంతోపాటు, కాలుష్యానికి సంబంధించిన ఫొటో, చిరునామాను తెలుపాల్సి ఉంటుంది. ఈ విధంగా ఫిర్యాదు చేసిన వెంటనే సంబంధిత అధికారులతోపాటు జోనల్ అధికారులు కూడా పర్యవేక్షించే వీలు ఉంటుందని పీసీబీ వర్గాలు చెబుతున్నాయి.

